దేవుని పేరుతో దోపిడీ

- అభిషేకాల పేరుతో అధిక ధరలకు టిక్కెట్లు విక్రయాలు
-ఉచిత దర్శనాలు ఊసే లేదు - దేవాలయాల వద్ద కొనసాగిన అనాధికారుల హవా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: మహా శివరాత్రి, మాస శివరాత్రి కలిసిరావడంతో భక్తులు ప్రముఖ శైవక్షేత్రాల వద్ద ఉదయం నుండే బారులుతీరారు. ఆదివారం మహా శివరాత్రి, మాస శివరాత్రి పర్వదినం రోజున శనీశ్వరునికి తైలాభిషేకం, పరమ శివునికి పంచామృత అభిషేకాలు చేయిస్తే ప్రతి ఇంట సకల సౌభాగ్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. అయితే దీనినే ఆసరాగా తీసుకున్న అధికారులు ఒక్కసారిగా కొన్ని దేవాలయాల్లో రేట్లను విపరీతంగా పెంచేశారు. అభిషేకాల పేరుతో అధిక ధరలను పెంచి ప్రతి ఒక్కరూ టిక్కెట్ తీసుకోవాలని హుకుం జారీచేయడంతో సామాన్య భక్తులంతా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ముఖ్యంగా పట్టణంలో విశేష ప్రాచుర్యం పొందిన దేవాలయాల్లో కోట దగ్గర ఉన్న మూడు కోవెళ్ళు, శివాలయం వీధిలో ఉన్న ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం, తదితర దేవాలయాల్లో భక్తులసంఖ్య ఉదయం నుండే భారీస్థాయిలో విచ్చేశారు. టిక్కెట్టు రేట్లకు తగ్గట్టుగా దేవాలయాల వద్ద ఎక్కడ కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు తీవ్రంగా వైఫల్యం చెందారని పలువురు భక్తులు ఆరోపించారు. సామాన్యులకు ఉచిత దర్శనం కల్పించక పోవడంతో తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ రేట్ల పెంపు విషయంలో అధికారులకు, భక్తులకు పలు దేవాలయాలు వద్ద స్వల్ప ఘర్షణలు కూడా జరిగినట్లు బోగట్ట. అయితే పట్టణంలో నున్న ప్రముఖ దేవాలయాల వద్ద అధికారులకన్నా అనధికారుల హవా కొనసాగడం విశేషం. పండగ పర్వదినాల్లో అధికారులు పర్యవేక్షణ లోపించడం శోచనీయం. రానున్న రోజుల్లో దేవుని దగ్గరకు రావాలంటే ఇక సామాన్యులకు కష్టమేనని పలువురి ఆరోపణ

జయతి మల్లికార్జున స్వామి వారి ఆలయంలో డిప్యూటీ సీఎం రాజన్న దొర ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - మెంటాడ : మెంటాడ మండలం లోని 11వ శతాబ్దిలో ఇంద్రుడు కుమారుడు జయంతుడు యుద్ధానికి వెళుతూ విజయం పొందాలన్నా ఆకాంక్షతో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు ఒక కథను ఉంది. జయంతుడు నిర్మించిన దేవాలయాల కాబట్టి.. ఈ గ్రామానికి జయతి అనే పేరు వచ్చినట్లు చెబుతున్నారు. జైనమతస్తులు కాలంలో ఈ ఆలయాలను నిర్మించడం వలన జయతి పేరు వచ్చినట్లు మరొక కథనం వినిపిస్తుంది. ఇంత చరిత్ర ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి, కార్తీక మాసం, ఇతర పర్వదినాల్లో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపముఖ్యమంత్రి, గిరిజన శాఖ మంత్రి పీడిక రాజన్నదొర భార్య సమేతంగా శ్రీ మల్లికార్జున స్వామి వారి శివాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజ అనంతరంస్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య మల్లికార్జున స్వామివారిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లికార్జున స్వామి వారి ఆలయానికి వచ్చిన భక్తులకు, గ్రామస్తులకు, మహా శివరాత్రి పరమేశ్వరుడు లింగాకారుడిగా ఉద్భవించన పర్వదినం సందర్భంగా ఆ పరమేశ్వరుని కరుణకటాక్షాలు ప్రతి ఒక్కరి పైన ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గేదెల సత్యంనాయుడు, వైస్ ఎంపీపీలు పి. దుర్గ, సారిక ఈశ్వరరావు, సర్పంచి ప్రతినిధి బెవర మీరు నాయుడు, మాజీ సర్పంచ్ మీసాల అప్పల నాయుడు, ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు తదితర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన అడ్డగింపుపై భగ్గుమన్న టీడీపీ శ్రేణులు

అంబేద్కర్ విగ్రహానికి వినతి.. నల్ల రిబ్బన్లతో నిరసన

విశాలాంధ్ర-జామి: తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తి నియోజకవర్గ పర్యటలో ఉన్న చంద్రబాబును ప్రభుత్వం పోలీసులతో అడ్డగించడాన్ని మండలంలోని తెలుగు తమ్ముళ్ళు భగ్గుమన్నారు. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా శనివారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా స్థానిక బస్టాండ్‌నుంచి ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. మార్గమధ్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందని, రాజ్యాంగ హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని, ఇటువంటి రాక్షస పాలన నుంచి విముక్తి కలిగేలా చేయాలని కోరారు. విగ్రహం ముందు నల్లరిబ్బన్లును నోటికి కట్టుకుని తమ నిరసన తెలిపారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు లగుడు రవికుమార్, పోలిపర్తి స్వామి నాయుడు, ప్రధాన కార్యదర్శులు వర్రి రమణ, దనియాల పైడి రాజు, మాజీ జెడ్‌పిటిసిబందారు పెదబాబు తదితరులు మాట్లాడుతూ చంద్రబాబు పర్య టనతో వైసీపీ నేతలకు భయం పట్టుకుందని అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతలు మాకిరెడ్డి శ్రీలక్ష్మి, ఇప్పాక వెంకటత్రివేణి, కొత్తలి సూర్యారావు, సీనియర్ నేతలు రెడ్డి పైడిబాబు,ఎన్నింటి అప్పల రాజు, ముకుంద శ్రీను, రాయవరపు శ్రీను, తెలుగు యువత అధ్యక్షుడు రాయవరపు శంకరరావు, బండారు జగన్, సంతోష్,చిప్పాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బొండపల్లిలో టిడిపి ఆధ్వర్యంలో నిరసన

బొండపల్లి: మండలంలోని బొండపల్లి కేంద్రంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు తూ॥గో జిల్లా అనపర్తిలో పర్యటనను నిరసనగా శనివారం టీడీపీ నాయకులు కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం పట్ల నాయకులు కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొడ్డు ఉమామహేశ్వరరావు పలువురు స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వీరఘట్టంవైపు తరలిన ఏనుగుల గుంపు

ఊపిరిపీల్చుకున్న వంగర ప్రజలు

విశాలాంధ్ర-వంగర: మండలంలో తలగాంలో ఉన్నటువంటి ఏనుగుల గుంపు వీరఘట్టం మండలం లోకి ప్రవేశించటం వల్ల వంగర మండలంలో గల తలగాం మండలంలో గల అన్ని గ్రామాల ప్రజలు ఊపిరిపీల్చుకొన్నారు. గురువారం తలగాం గ్రామంలో ఉన్నటువంటి జొన్న చేను తదితర వాటిని సర్వ నాశనం చేసిన సంగతి తెలిసిందే. గతరాత్రంతాఎప్పుడు ఏం చేస్తాయో నన్న భయాందోళనల మధ్య ఇబ్బందులకు గురైనట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలియజేశారు. అర్ధరాత్రి తలగాం, నుండిరుషింగి గ్రామం పక్కనుండి నాగావళి నదిలో నుంచి వీరఘట్టం మండలంలోకి తరలివెళ్ళినట్లు ఫారెస్టు అధికారి తెలియజేశారు.

తాగునీటి సమస్య రాకూడదు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో ఆమిటి గ్రామ సర్పంచ్ కరణం నాగమణి హయంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మంచి నీటి బోరు ప్లాట్ఫారంలు కట్టిస్తున్న అధికార ప్రతినిధి కరణం శ్రావణ్ కుమార్‌ను స్థానికులు అభినం దించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు తాగు నీటికి ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని త్వరతిగతిగ పూర్తి చేసిన బోరింగ్ ప్లాట్ఫారం నిర్మాణం పనులు అనీ విలేకర్ తో శ్రావణ్ కుమార్ శనివారం తెలిపారు.

రాష్ట్రంలో నియంతృత్వ ప్రభుత్వం

మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని డెంకాడ గ్రామంలో శనివారం మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లాలో నారా చంద్రబాబునాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకోవడం, కార్యకర్తలపై లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ డెంకాడలో నిరసన కార్యక్రమం జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో రాజ్యాంగ మౌలిక స్వరూపానికి వ్యతిరేకపాలన ప్రమాదంలో ప్రజాస్వామ్యం ప్రజా హక్కులకాలరాత ప్రతిపక్షాల అణిచివేత జరుగుతుందని దేశంలో ఎక్కడా లేని విధంగా మూడున్నర సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్లో అడుగడుగున రాజ్యాంగ ఉల్లంఘన చట్టాల దిక్కన జరుగుతుందని వైసీపీ ప్రభుత్వం ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులన్నీ కాలరాస్తూ సామాన్య ప్రజల నుంచి ప్రతిపక్ష పార్టీ నేతల వరకు అందరినీ వేధింపులకు గురిచేస్తుందని ప్రభుత్వ వైఫల్యాలు అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు వేస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు సభలో సమావేశాలు నిర్వహించకుండా జీవో1 తెచ్చి నియంత్రత్వంగా వ్యవహరిస్తుందని అన్నారు రాజ్యాంగం ప్రకారం దేశంలో ప్రతిపౌరునికి భావ ప్రకటన స్వేచ్ఛ ఉంది కానీ వైసీపీ పాలనలో మాత్రం రాష్ట్రంలో ప్రజలు కనీసం నోరు తెరిచి తమ అభిప్రాయాన్ని చెప్పలేని పరిస్థితి నెలకొందని ప్రతిపక్ష పార్టీలు సభలు సమావేశాలు నిర్వహించకుండా పోలీసులచేత అడ్డంకులు సృష్టిస్తున్నారని శాంతిభద్రతలు కాపాడుతున్న పోలీసుల చేత శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డెంకాడ మండలం మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు డెంకాడ మండలం టీడీపీ అధ్యక్షులు పల్లె భాస్కర్‌రావు విజయ నగరం పార్లమెంటరీ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు ఏఎంసి వైస్‌చైర్మన్ కాగితాల సత్య నారాయణ రెడ్డి డెంకాడ మండలం ఉపాధ్యక్షులు పడాల చిన్నారావు, సెక్రటరీ కొయనేని రమణ మాజీ నీటి ఆనకట్ట చైర్మన్ కలిదిండి రంగరాజు, డెంకాడ ఎంపీటీసీ కొరదాకుమారి, డెంకాడ గ్రామ పార్టీ అధ్యక్షులు సబ్బవరపు పైడినాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పచ్చ పార్టీ మాటలు నమ్మి మోసపోవద్దు

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్రంలో పచ్చ పార్టీ ప్రజలను అబద్దపు మాటల చెప్పి మోసం చేయాలని చూస్తుందని అలాంటి పచ్చ పార్టీ పచ్చమీడియా మాటలను నమ్మి మోసపోవద్దని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని దబ్బి రాజుపేట సింగరాయి సచివాలయ పరిధిలో గల కన్వీనర్లు గృహ సారదులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్ష టిడిపి అధికారం కోసం అనేక అడ్డదారులు తొక్కుతోందని నాడు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను సంక్షేమాన్ని మరిచి మసిలిందని గుర్తు చేశారు. వైయస్సార్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రజా సంక్షేమం అభివృద్ధిగా సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తున్నారని నేడు పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయి అంటే అది సీఎం జగన్మోహన్ రెడ్డి చలవెనని కొనియాడారు. మండల జేసీఎస్ కన్వీనర్ భోజంకి శ్రీనివాసరావు సారథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరామనాయుడు, ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి, నెడ్ కేఫ్ డైరెక్టర్ చలుమూరి పద్మావతి, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు (సతీష్), జెడ్పిటిసి సేనాపతి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రామతీర్థానికి పోటెత్తిన భక్తజనం

పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

రామస్వామిని దర్శించుకున్న ఎస్పీ

విశాలాంధ్ర-నెల్లిమర్ల : పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం పుణ్యక్షేత్రానికి మహాశివరాత్రిని పురస్కరించుకుని శనివారం భక్తులు పోటెత్తారు. రామపుష్కరణిలో భక్తులు స్నానం ఆచరించి రామస్వామిని దర్శించుకున్నారు. అనంతరం రామస్వామి క్షేత్రపాలకులు సదాశివస్వామిని దర్శించుకున్నారు. ఉదయం 5 గంటల నుంచే భక్తులు రామస్వామిని దర్శించుకున్నారు. శ్రీకాకుళం, విజయనగరం ఆర్టీసీ డిపోల నుంచి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేశారు. సతివాడ పీహెచ్ సీ సిబ్బంది వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 500 మంది పోలీసులతో పోలీసుబందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ దీపికా పాటిల్ రామస్వామిని దర్శించుకున్నారు.

పుణ్యగిరిలో శ్రీఉమాకోటిలింగేశ్వర స్వామికి అభిషేక పూజలు చేసిన జిల్లా జడ్జి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దేశంలో రెండో కాశీగా పేరుగాంచిన ఎస్.కోట పుణ్యగిరిలోని శ్రీ ఉమా కోటి లింగేశ్వర స్వామిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికళ్యాణ చక్రవర్తి శనివారం దర్శించుకుని ప్రత్యేకంగా అభిషేక పూజలు చేశారు. పుణ్యగిరి కొండపైన కోటిలింగాలు, దారగంగమ్మ లోయను జిల్లా జడ్జి సందర్శించారు. పుణ్యగిరి, దార గంగమ్మ ఆలయాల విశిష్టతను జిల్లా జడ్జికి అర్చకుడు అగ్నిహోత్రం రాజ గోపాలాచార్యులు తెలియజేసారు. అనంతరం ఎస్.కోటలోని శ్రీదారగంగమ్మ అమ్మవారు, ధర్మవరం శివారు శ్రీసన్యాసేశ్వరస్వామి ఆలయాలను జిల్లా జడ్జి సాయి కల్యాణ చక్రవర్తి, జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం ఆలయాల ఈఓలు నాగేంద్ర, బి.శ్రీనివాస్ జిల్లా జడ్జికి సంప్రదాయం ప్రకారం దుస్సాలువాలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి చక్రవర్తి, ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి వాణి వెంట ఎస్.కోట కోర్టు ఉద్యోగులు, ఎస్.ఐ జి.లోవరాజు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

87వ త్రిమూర్తి శివజయంతి మహోత్సవాల్లో ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో గల యుద్ధస్తంభం ఆవరణలో బ్రహ్మకుమారి ఈశ్వరియ ఆధ్వర్యంలో 87వ త్రిమూర్తి శివ జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాల్లో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొన్నారు. ముందుగా శివబాబా పతాకాన్ని ఆయన చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఆధ్యాత్మికతతో ప్రతి ఒక్కరి ఎంతో మనసు నిర్మలమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రశాంతచిత్తంతో దేవుణ్ణి ప్రార్థిస్తే సర్వపాపలు తొలగి సుఖసంతోషాలతో ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, జగన్నాథపురం సర్పంచ్ బొద్దల పద్మ, బ్రహ్మకుమారిస్ రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

పరమశివునికి ఎమ్మెల్యే శంబంగి ప్రత్యేక పూజలు

బొబ్బిలి : మండలం కలవరాయి గ్రామంలో గల అరుణాచల రమణగణపతి ఆశ్రమంలో మహాశివరాత్రి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శివ పరమేశ్వరున్నీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి ఆశ్రమం పండితులచే ఆశీర్వాదాలు పొందారు. ...

శైవక్షేత్రాలు భక్తులతో కిటకిట

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో మహాశివరాత్రి వేళ శనివారం తెల్లవారు జాము నుండి శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. మండలంలో కూనాయవలస, తెర్లాం, ఎమ్మార్ అగ్రహారం, కొరటాం, నెమలాం, పెరుమాలి, సుందరాడ, కాగాం, మొదలగు గ్రామాల్లో శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. కొరటాం, కూనాయవలస గ్రామాల్లో ఉన్న ఆలయాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

సింగరాయిలో జోరుగా సాగుతున్న పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సింగరాయి గ్రామంలో పారిశుద్యం పనులు గత మూడు రోజుల నుండి జోరుగా సాగుతున్నాయి.గ్రామ సర్పంచ్ నిరుజోగి వెంకట్రావు ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని పురవీధుల్లోని మురుగు కాలవ ల్లోని చెత్తను తొలగించారు. గ్రామంలోని మురుగు కాలవల్లోని చెత్తను తొల గించడం వల్ల దోమల బెడద తగ్గి గ్రామంలోని ప్రజలు రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్యం పనులు చేపట్టడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

చలివేంద్రి రైతులపై పెట్టిన కేసుల ఎత్తివేతకు సర్వత్రా హర్షణీయం

విశాలాంధ్ర-పార్వతీపురం : మన్యం జిల్లాలోని పాలకొండ రెవెన్యూ డివిజన్ వీరఘట్టం మండలం చలివేంద్రి రైతుల సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కారం చేయటంలోను, రైతులపై పెట్టినకేసులు 24గంటల వ్యవధిలో ఎత్తివేయడంలో కలెక్టర్ నిశాంత్‌కుమార్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆనంద్ లు సమిష్టిగా తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. ఇటు అధికారులతోపాటు అటు రైతులుకూడా తాము జిల్లాకు పెద్దయిన కలెక్టర్ పై వ్యవహరించిన తీరును, చేసిన తప్పును తెలుసుకొని శుక్రవారం సాయంత్రం గ్రామంలోని రైతులంతా జిల్లా కలెక్టర్ కార్యాలయంకు విచ్చేసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, పోలీసు సూపరింటెండెంట్ వి. విద్యాసాగర్ నాయుడులను కలిసి తమ తప్పును పెద్ద మనస్సుతో మన్నించాలని కోరడంతో సమస్య సామరస్య పూర్వకంగా పరిష్కారం జరగడానికి కారణమైంది. ధాన్యం కొనుగోలు జరగలేదనే కొంతఆవేశంతో తెలియక పొరపాటు చేసామని మన్నించాలని రైతులు చెప్పినమాటలు కలెక్టర్, ఎస్పీలను ఆలోచింపజేసాయి. ఇద సమయంలో కలెక్టర్ నిశాంత్‌కుమార్ రైతులతో మాట్లాడిన మాటలు, వారితోకలిసి తీసుకున్న ఫొటోలతీరును చూసి రైతులు ఎంతో ఆనందపడుతూ పదిమందికి చెబుతున్నారు. నేనుకూడా మీలో ఒక కుటుంబ సభ్యుడుగా భావిస్తున్నానని, ఇక్కడ ప్రజలకు మంచి సేవలు అందించాలని వచ్చానని, జిల్లాలో మారుమూల గ్రామాల్లో పర్యటిస్తూ, ప్రతీచోట ఏదోఒక సమస్య తనదృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు శక్తిమేర కృషిచేస్తున్నానని కలెక్టర్ చెప్పిన మాటలు ఎంతో అభినందనీయం. కుటుంబ సభ్యునిగా భావించండి...ఎక్కువ సేవలు అందించుటకు సహకరిస్తాను అన్న మాటలు రైతులనే కాకుండా జిల్లా ప్రజలను ఆనదింప జేసాయి. మరోవైపు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విద్యాసాగర్ నాయుడు ప్రజలసమస్యల పరిష్కారంకు జిల్లా కలెక్టర్, పోలీసు సూపరిం టెండెంట్, జాయింట్ కలెక్టర్ ల కార్యాలయాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని చెప్పడం, సమ స్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరడం, ఆయన ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న స్పందన కార్యక్రమం గూర్చి చెప్పడం, రైతులపై కేసులు నమోదు చేసిన అరెస్టులు లేకుండా చూడటం, 24గంటల వ్యవధిలో కేసులను ఎత్తివేయాలని నిర్ణయించిన తీరును జిల్లా ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారు. ఈఏడాది నిర్దేశింబడిన ధాన్యం లక్ష్యాలు నెరవేర్చడంలో జాయింట్ కలెక్టర్ ఆనంద్ పాత్రను కీలకంగా చెప్పవచ్చు. రాత్రనక, పగలనక రెవెన్యూ సమస్యలు, రీసర్వే సమస్యలు ప్రక్కనపెట్టి ధాన్యం సేకరణపై ఆయన తీసుకున్న నిర్ణయాలు అభినందనీయం. వారితో పాటు కలసిపనిచేస్తున్న జిల్లా అధికారులు, పాలకొండ, పార్వతీపురం రెవెన్యూ, పోలిస్ డివిజన్ అధికారుల కృషి అభినందనీయం. ఇదేసమయంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, వ్యవసాయ, పౌరసరఫరాల అధికార యంత్రాంగం ఒక్కసారి ధాన్యం కొనుగోలుపై పునఃసమీక్ష చెయ్యాల్సిన అవసరం ఎంతైనఉంది. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది వరిపంట దిగుబడి బాగా వచ్చిందని, ఇంతవరకు కొనుగోలు చేసిన ధాన్యంతోపాటు మన్యం జిల్లాలో మరో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలు ఉన్నాయన్నది వాస్తవం. ఎక్కువగా పాలకొండ నియోజక వర్గంలోనే ఉండటంతో అక్కడ రైతులు ఆవేదనను గుర్తించి ప్రభుత్వం దృష్టికి సమస్య తీవ్రతను తెలియజేసి పూర్తిగా పరిష్కారం చేస్తారని అంతా ఎదురు చూస్తున్నారు. అటు శ్రీకాకుళం, ఇటు పార్వతీపురం మన్యం జిల్లాలోని ప్రజలు కష్టపడి పనిచేసే వారని, వారికి కల్మశం ఉండదని, ఎంతో అవేదన ఉంటే తప్ప ఇటువంటి సంఘటనలు జరగవని అధికారులు కూడా గమనించాలి. చలివేంద్రి రైతుల సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేయదానికి పాలకొండ డిఎస్పీ కృష్ణారావు, సీఐ మురళీదర్‌లు సామరస్య పూర్వకంగా వ్యవహరించిన తీరును అక్కడ రైతులు, ప్రజలు అభినందిస్తున్నారు.

కేసుల ఎత్తివేత హర్షణీయం : ఏపీ రైతు సంఘం

వీరఘట్టంమండలం చలివేంద్రి రైతులపై పెట్టిన కేసులు తక్షణమే ఎత్తివేయడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధానకార్యదర్శి బుడితి అప్పల నాయుడు, సీపీఐ మన్యంజిల్లా ప్రధాన కార్యదర్శి కె మన్మధరావు, సహాయ కార్యదర్శి జీవన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ ల తీసుకున్న నిర్ణయాలు అభినందనీయమన్నారు.

ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

వివిధ మండలాల ప్రజా ప్రతినిదులు

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో సంచరిస్తున్న ఏనుగుల సమూహాన్ని శాశ్వతంగా జూకి గాని లేదా సంరక్షణ కేంద్రాలకు గాని తరలించి ప్రజలప్రాణ, పంటనష్టాలను తగ్గించాలని కొమరాడ, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, పార్వతీపురం మండలాల గ్రామ ప్రజాప్రతినిధులు కోరారు. జిల్లా అటవీశాఖ అధికారి ఆధ్వర్యం లో కొమరాడ, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, పార్వతీపురం మండలాల గ్రామ సర్పంచుల సమావేశం నిర్వహించారు. పంట నష్టాలను సకాలంలో చెల్లించాలని, మనుషుల ప్రాణ నష్టానికి సంబంధించిన నష్టపరిహారాన్ని ఐదులక్షల నుండి పది లక్షలకు పెంచాలని, పంటల బీమా సౌకర్యం కల్పిస్తూ పంటలను దాచుకొనుటకు వీలుగా కోల్డ్ స్టోరేజ్ లను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అటవీశాఖ అధి కారులపైన గ్రామాలలో జరుగుతున్న దాడులకు చింతిస్తూ ఇటువంటి సంఘ టనలు పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు. పంట మార్పులను కోరగా ప్రస్తుతం ఉన్న పంటలు అరటి, చెరుకు, వరి, కూరగాయ పంటల వలన అధిక లాభాలు వస్తున్నాయని వాటిని మార్పు చేయడం వలన నష్టపోతామని తెలిపారు. జిల్లా అటవీ అధికారి జిఏపి ప్రసూన మాట్లాడుతూ సర్పంచులు తెలిపిన సూచనలను ఉన్నత అధికారులకు ప్రతిపాదిస్తామని చెప్పారు. సమావేశంలో అటవీ రేంజ్‌అధికారులు, త్రినాధరావు, రాజాబాబు, మనికంటేష్, ఇతర సిబ్బంది హాజరయ్యారు.

అవినీతిని ప్రశ్నిస్తే... అక్రమకేసులా?

విశాలాంధ్ర-జెలగాం: రాష్ట్రంలో రాజ్యాంగ మౌలిక స్వరూపానికి వ్యతిరేకంగా పాలన జరుగుతోందని, ప్రజల హక్కులను కాలరాస్తున్నారని, ప్రతిపక్షాలను అణిచి వేతకు గురిచేస్తున్న వైఖరిని నిరసిస్తూ శనివారం స్థానిక రైతుబజార్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి టిడిపి మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మూడున్నరేళ్ల నుంచి ఏపీలో అడుగడుగున రాజ్యాంగ ఉల్లంఘన, చట్టాల ధిక్కరణ జరుగుతోందని, వైసిపి ప్రభుత్వం ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల్ని కాలరాస్తూ సామాన్య ప్రజల నుంచి ప్రతిపక్ష పార్టీ నేతలవరకు అందరిని వేధింపులకు గురిచేస్తోందని, ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులతో వేధిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తూ. గో జిల్లా అనపర్తిలో సభ నిర్వహించకుండా పోలీసులే అడ్డుకున్నారని, ఉదయం సభకు అనుమతి ఇచ్చి సాయంత్రం అనుమతి లేదంటూ సభను అడ్డుకున్నారని, పోలీసులే టిడిపి కార్యకర్తల్ని రెచ్చగొట్టి వారిపై లాఠీ చార్జీ చేసి శాంతిభద్రతలకు విఘాతం కల్పించారని అన్నారు. ఈ అరాచకాలకు ముగింపును ఇవ్వాలని పిలుపు నిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ ఇన్‌ఛార్జి జగదీశ్వరి ఆధ్వర్యంలో నిరసన

కురుపాం: రాష్ట్రంలో ఎన్ని అడ్డంకులు సృష్టించిన రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్య మంత్రి కావడం ఖాయమని జగదీశ్వరి ధీమా వ్యక్తంచేశారు. శనివారం కురుపాం మండల కేంద్రంలో అనపర్తిలో చంద్రబాబు పర్యటనలకు పోలీసులు పెట్టిన ఆంక్షలు, అడ్డంకులు కు నిరసనగా ప్ల కార్డులు ప్రదర్శన నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా జగదీ శ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు టీడీపీ పట్ల ప్రజల ఆదరణ పెరుగుతుండడంతో ఓర్వలేక చంద్ర బాబు పర్యటనలకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కలిశెట్టి కొండయ్య, శేఖర్ పాత్రుడు, అక్కేన మధు, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ ఎంపిపి బొంగు సురేష్ పల్ల రాంబాబు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఏనుగులను సురక్షిత ప్రాంతాలకు తరలించండి

ఏపీ రైతు సంఘం డిమాండ్

ఏనుగులు ధ్వంసం చేసిన పంటలను పరిశీలిస్తున్న రైతు సంఘాల నాయకులు

విశాలాంధ్ర-పాలకొండ: ప్రజలకు, రైతులకు కంటిమీద కునుకులేకుండా అపార నష్టాన్ని కలిగిస్తున్న ఏనుగుల గుంపును తక్షణమే ప్రభుత్వం స్పందించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో నడుకూరు. కిమ్మి, రుషింగి తదితర ప్రాంతాల్లో గత వారం రోజులుగా ఏనుగుల గుంపు సంచరిస్తూ రైతులకు అపార నష్టాన్ని కలగజేస్తున్నాయి. ఆ ప్రాంత ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ కాలాన్ని వెళ్లగక్కుతున్నారు. అలాగే పొలాల్లో ఉన్న పంపు సెట్లను, మొక్క జొన్న, చెరకు, అరటి తోటలు, చోడి పంటలు, కాయగూరలు పంటలను ధ్వంసం చేస్తూ రైతుల పాలిట శాపంగా గజరాజుల గుంపు తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టించుకోవాల్సిన ప్రభుత్వం తూతూ మంత్రంగా పనులు చేస్తూ చేతులు దులుపుకుంటుందని, సుమారు గత దశాబ్ద కాలంగా జిల్లాలో ప్రవేశించిన ఏనుగుల గుంపు కొమరాడ మండలం నుంచి మరో గుంపు ప్రజల పాలిట మృత్యువులా తయారయ్యాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఏనుగుల గుంపులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని, నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జాయింట్ సెక్రటరీ పి. శ్రీనునాయుడు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. సూరయ్య, గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. సంగం, విశ్వేశ్వరరావు, పువ్వల ప్రసాద్, సింహాచలం, తదితర రైతాంగం పాల్గొన్నారు.

నేటి జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: నేడు జరగనున్న యూటీఎఫ్ జిల్లా సదస్సు ను విజయవంతం చేయాలని కె పి యం ఉన్నత పాఠశాల వద్ద గోడ పత్రికను ఆవిష్కరించారు. ఆదివారం లయన్స్ కల్యాణ మండపంలో ఉపాధ్యాయులపై దాడి-మన కర్తవ్యం సీపీఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ హామీల పై ప్రభుత్వ వైఖరి" అనే అంశాలపై సదస్సు నిర్వహిస్తున్నామని, దీనిని ఉపా ధ్యాయులు, ఉద్యోగులు జయప్రదం చేయాలని యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి కె భాస్కరరావు కోరారు. ఈ సదస్సుకు పి డి ఎఫ్ యం.ఎల్.సి సాక్షి, మాజీ యం ఎల్ సి శర్మ, యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి సీ హెచ్ రవీంద్ర హాజరౌతారన్నారు. కావున పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వి పార్వతీయిశ్వరరావు, కోశాధికారి ఎస్ వెంకటరమణ, జిల్లా కౌన్సిలర్ డి పోలినాయుడు,హెచ్‌ఎం వై. అప్పలనాయుడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మన్య ప్రగతి ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

విశాలాంధ్ర-సీతంపేట: మండలం సిది సామరెల్లి గ్రామపంచాయతీలో మన్య ప్రగతి చైర్మన్ గేదెల రవికుమార్ ఆధ్వర్యంలో ఆరో ఫెస్టివల్ భాగంగా క్రీడా పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహించడం జరిగిందని మన్య ప్రగతి చైర్మన్ గేదెల రవికుమార్ తెలిపారు. మన్యంలో శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఈ క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు, షీల్డ్ ప్రధానం చేస్తామని గ్రామీణ యువతకి క్రీడల ద్వారా ప్రోత్సహించి మరింత అభివృద్ధి సాధించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు గేదెల జనార్ధనరావు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న పోలీసులు

మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: రాజ్యాంగానికి వ్యతిరేకంగా పోలీసులు పని చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజవర్గ ఇంచార్జ్ బొబ్బిలి చిరంజీవులు అన్నారు. శనివారం చంద్రబాబు నాయుడుకు జరిగిన అవమానానికి నిరసనగా పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించి పలు నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాజీ ఎమ్మెల్యే చిరంజీవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో పోలీసు యంత్రాంగం పూర్తిగా రాజ్యాంగాన్ని విస్మరించిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఏది చెపితే అదే చేస్తున్న తప్ప రాజ్యాంగం చట్టం జీవోలు ఇవేవీ కూడా అమల్లోకి తీసుకోవడం లేదని అన్నారు. అధికారం ఎల్లవేళలా ఒకే చోట ఉండదని మాజీ ముఖ్యమంత్రి కాబోయే ముఖ్య మంత్రిని ఈ విధంగా అవమానించడం సబబు కాదని అన్నారు. చంద్రబాబు నాయుడు దగ్గర కూడా పోలీసులు పని చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అది గమనించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. లోకేష్ పాదయాత్రకు వస్తున్న జనాధారణ చూసి వార్వలేక పోతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా ప్రజల పక్షాన ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు తీరు మార్చుకొని రాజ్యాంగం చట్టం జీవోలు ప్రకారంగా నడుచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వెంకట్ నాయుడు సీనియర్ నాయకులు రవికుమార్ మోహన్రావు తిరుపతిరావు శ్రీనివాసరావు గౌర్నాయుడు వెంకటరమణమూర్తి కార్తీక్ రవిశంకర్ ప్రదీప్ ప్రసాద్ రవికుమార్ రాజశేఖర్ శంకరరావు తో పాటు నియోజవర్గంలోనే నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శివనామస్మరణలతో హోరెత్తిన శివాలయాలు

విశాలాంధ్ర-సీతానగరం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. హరహర మహాదేవ శంభో శంకర, ఓం నమః శివాయ నమః అంటూ శివాలయాల్లో శివ నామస్మరణతో భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. శనిత్రయోదశి కూడా రావడంతో భక్తులు నదీ స్నానాలుచేసి శివుణ్ణి దర్శించుకున్నారు. సీతానగరంలోని శ్రీసువర్ణ ముఖేశ్వరస్వామి, గుచ్చిమి శ్రీరామ లింగేశ్వరస్వామి, మరిపివలస శ్రీభువనేశ్వరస్వామీ, కాశాపేట శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. వీటితో పాటు నిడగల్లు, బూర్జ, గెడ్డలుప్పి, లచ్చయ్యపేట, తామరఖండి, జానుమల్లువలస, గారెల వలస తదితర గ్రామాలలో శివాలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

26 జిల్లాల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-వంగర: ఆంధ్రప్రదేశ్ ఏపి జేఏసీ నూతన కమిటీని ఎన్నిక జరిగింది. జేఏసీ జిల్లా అధ్యక్షులుగా తనను ఎన్నుకున్నట్లు ఎజ్జల అప్పల స్వామి తెలియజేశారు. ఏపి జేఏసి గ్రామ రెవెన్యూ సహాకుల సంఘ నూతన కార్యవర్గాన్ని ఇటీవల అమరావతిలో ఎన్నుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఎన్నిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ జేఏసీ చైర్మన్ వివిఎస్ దివాకర్, వెంకట్రామి రెడ్డి సమక్షంలో ఎన్నికలు జరిగాయన్నారు. అందులో తాను ఎన్నికైనట్లు చెప్పారు. అనంతరం వారిరువురితో గ్రామ వీఆర్వోల సమస్యలపై సంప్రదించామన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏల మంజూరుకు, అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వోలు గా పదోన్నతులు కల్పించాలని, పేస్‌యాప్‌ను రద్దుచేయాలని వారి దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. అంతేకాక నామిని వీఆర్ఏలకు ఉద్యోగం కల్పించాలని, వారికి జీతం పెంచాలని కోరామన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పురపాలక సంఘంలో పలు విభాగాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో శాసనసభ్యులు అలజంగి జోగారావు సమీక్షించారు. ప్రధానంగా గృహ నిర్మాణం రహదారులు కాలువలు నిర్మాణంపై సమీక్షించారు. గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆ విధంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. పురపాలక సంఘం పరిధిలో ఇదివరకే టెండర్లు వేసిన గుత్తేదారులు టెండర్లకు సంబంధించిన సిసి రహదారులు కాలువల నిర్మాణం పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులు ఆదేశిం చారు. ఎవరైతే గుత్తేదారులు సకాలంలో పనులు చేయకపోయినా ప్రారంభిం చకపోయినా అటు వంటివారిని హిట్‌లిస్టులో పెట్టాలని కొత్తవారికి అవకాశాలు కల్పించాలని సూచించారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆయన అన్నారు ఈ సమీక్షలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణీ, ఇందుపూరు గున్నేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంకు 25కి డెడ్‌లైన్ విధించడం సరైనదే..

పీఆర్‌టీయూ. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సూర్యనారాయణ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ఉద్యోగ ఉపాధ్యాయుల.. ఏపీ జేఏసీ అమరావతి నేతలు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి 25వరకూ సమయం ఇవ్వడం సరిఅయినదే. ఇదే చివరి అవకాశం అవ్వాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ జేఏసీ నేతలను కోరారు. శనివారం ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ మీరు మిగిలిన జే ఏ సీ లను కలుపుకొని ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలి. కలసి రాని నాయకులు చరిత్ర హీనులు అవుతారన్నారు. ఈ పోరాటం ద్వారా సీ.పి ఎస్ రద్దు, పీ ఆర్ సీ బకాయిలు,కంట్రాక్ట ఉద్యోగులను రెగ్యులర్ చేయడం,రావలిసి డీ.ఏ లు సాధించటం,పీ.ఎఫ్, ఏ.పీ.జీ.ఎల్.ఐ నిధులు వెనక్కు తీసుకు రావడం,ముఖ్యం గా ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవడం ప్రధాన ఎజెండా గా ముందుకు సాగాలని హితవు పలికారు. ఇదే సరైన సమయం అని, కొత్త పీఆర్‌సి నియామకం కూడా చేయుటకు అందరం ప్రభుత్వం పై ఒత్తిడి తెద్దామని సూర్యనారాయణ కోరారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావు ను గెలిపించాలి

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్: తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శనివారం మాజీ యం.యల్.సి ద్వార పురెడ్డి జగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ బొబ్బిలి చిరంజీవులు పార్వతీపురం నియోజకవర్గ తే.దే.పా నేతలను కలిసిన తెలుగుదేశం పార్టీ గ్రాడ్యుయేట్ యం.యల్.సి అభ్యర్థిగా పోటీచేయు చున్న వేపాడ చిరంజీవిరావు కలిశారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ యం.యల్.సి అభ్యర్థి పార్వతీపురం నియోజకవర్గంలో గల గ్రాడ్యుయేట్ ఓటర్లను మొదటి ప్రాధాన్యత ఓటు వేయించే విధంగా పార్టీ నేతలు కృషి చేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా యం.యల్.సి ఇంచార్జ్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ మద్దతుతో పోటీ చేయుచున్న చిరంజీవిరావు కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించే విదంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్ నాయుడు వెంకట్రావు రవికుమార్ మోహన్రావ్వు తిరుపతిరావు గౌరి నాయుడు వెంకట రామమూర్తి కార్తీక్ ప్రదీప్ రవిశంకర్ ధనుంజయ్ ప్రసాద్ రవికుమార్ రాజశేఖర్ తోపాటు నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయులు పోరాటాలకు సిద్ధం కావాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టియు) జిల్లా శాఖ 76వ కౌన్సిల్ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్యామ్ అధ్యక్షతన స్థానిక అమర్భంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే జోగారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటాలకు సిద్ధం కావాల న్నారు. జిల్లా మండల స్థాయి అధికారులు పాఠశాల సందర్శన పేరుతో ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేస్తున్నారన్నారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యను బోధించడంతోపాటు 66 రకాల ఆన్లైన్ పనులతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారని తెలియజేశారు. ప్రతి నెల ఉపాధ్యాయ ఉద్యోగులకు జీతాలు చెల్లింపులో నిర్లక్ష్యం తగదన్నారు. సిపిఎస్ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరి విడనాడాలన్నారు. పెండింగ్ లో ఉన్న డి ఏ, పి ఆర్ సి బకాయిలు చెల్లించకపోవడం తదితర సమస్యల కోసం ప్రతి ఒక్కరూ పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వి గోవిందరావు, ఆర్థిక కార్యదర్శి ఎం మురళి ,జిల్లా ఉపాధ్యక్షులు ఎంపి స్వామి, జిల్లా అదనపు కార్యదర్శి సిహెచ్ సూరిబాబు, జిల్లా కార్యదర్శులు పి రాంబాబు, జి.రవి, ఎస్-ఎస్ దొర, కే మహేష్ తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ బెల్లాన జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చీపురుపల్లి:ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కేక్ ను అతని తనయుడు వైసీపీ యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ, చీపురుపల్లి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అభి మానుల మధ్య కేక్ కట్‌చేశారు అనంతరం చీపురుపల్లి మండల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం చీపురుపల్లి నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో చీపురుపల్లి సర్పంచ్ మంగళగిరి సుధారాణి, శ్రీనువాసరావు ఏర్పాటు చేసిన అన్న ప్రసాధ వితరణ కార్యక్రమమాన్ని ప్రారంభించారు. అనంతరం శీ కనకమహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు అనంతరం చీపురుపల్లి బాపూజీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు అలాగే చీపురుపల్లి ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చీపురుపల్లి మండల వైసీపీ నాయకులు ఇప్పిలి అనంతం వలిరెడ్డి శ్రీనివాసనాయుడు శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవిందరావు, కరమజ్జి శ్రీనివాస్ నాయుడు, మీసాల వెంకటరమణ రైల్వే బోర్డు సభ్యులు తాడేల ఉమామహేశ్వరరావు జిల్లా టెలికం బోర్డు సభ్యులు ఇప్పిలి తిరుమల, రామలింగపురం పీఏసీఎస్ అధ్యక్షులు పనస అప్పారావు, అలజంగి సర్పంచ్ రఘుముండ త్రినాథ్, ఎంపీటీసీ లు పతివాడ రాజారావు, కొసిరెడ్డి రమణ, కొమ్ము చిరంజీవి, గెరిడా రామదాసు, ఏఎంసీ వైస్ చైర్మన్ సతివాడ అప్పారావు, వైసీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులుపాల్గొన్నారు. చీపురుపల్లి పట్టణంలో శనివారం విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్(పెదబాబు)తన మన బేధం లేకుండా అందరూ బాగుం డాలని ప్రజల శ్రేయస్సు కోరే పెదబాబు పుట్టినరోజు సందర్భంగా చీపురుపల్లి వైసీపీ నాయకుల సమక్షంలో శీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాపూజీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

నిరంకుశ వైసిపికి ప్రజలు తగిన బుద్ధిచెప్పండి

పలుచోట్ల టీడీపీ నిరసన ప్రదర్శనలు

విశాలాంధ్ర -బొబ్బిలి: నిన్న తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు ని సభకు వెళ్లకుండా వై.సి.పి. ప్రభుత్వ నిరంకుశ పైశాచిక ఆదేశాలను పాటిస్తూ పోలీసులు టీడీపీ సభలను అడ్డుకొనే ప్రయత్నం చేయడమే కాకుండా టి.డి.పి. కార్యకర్తలపై లాఠీచార్జ్‌చేసి ప్రజల హక్కులను కాలరాస్తూ ప్రతిపక్షాలను అణిచివేతకు గురి చేసేవిదంగా ఎక్కడా కూడా సభా సమావేశాలు నిర్వహించకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడంపై నిరసిస్తూ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఆర్.వి.ఎస్.కె. కె.రంగారావు (బేబినాయన) ఆదేశానుసారం పట్టణంలో మండల ముఖ్యనాయకులతో కలసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్ర హానికి వినతిపత్రం సమర్పించి ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టి.డి.పి.రాష్ట్ర కమిటీ సెక్రటరీ అల్లాడ భాస్కరరావు, పట్టణ అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, మండల పార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి. సత్యన్నారాయణ, రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి. అప్పల నాయుడు, విజయనగరం పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు సుంకరి. సాయిరమేష్, తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో అనపర్తి లో జరు గుతుండగా పోలీసులు దీన్ని అడ్డగించినందుకు నిరసన గా ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం జరిగింది. విజయనగరం జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, చీపురుపల్లి టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి కిమిడి నాగార్జున సూచనల మేరకు చీపురుపల్లి మేజర్ పంచాయతీలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో చీపురుపల్లి మండల టీడీపీ అధ్యక్షులు రౌతు కామనాయుడు. చీపురుపల్లి టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గవిడి నాగరాజు, మీసాల కాశి. ఆర్తి సాహెరా. రేగిడి వాసు. రెడ్డి లక్ష్మణ. సబ్బిసోనియా. లెంక బొంగు మహేష్లక్ష్మణరావు. వెంపటాపు లక్ష్మనాయుడు. శాంతారావు. అంబాల చిన్న వెంకటరమణ. కార్యకర్తలు పాల్గొన్నారు.

పూసపాటిరేగ: తూర్పు గోదావరి జిల్లాలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు పర్యటనను పోలీసులు అడ్డుకోవం, కార్యకర్తలపై లాఠీ ఛార్జ్ చేయ డాన్ని నిరసిస్తూ...నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి కర్రోతు బంగార్రాజు ఆదేశాలమేరకు. శనివారం ఉదయం పూసపాటి రేగ మం డలం అగ్రహారం వద్ద బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి దంగా భూలోక అధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు తెలియజేసి, అంబేత్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్ర మంలో టిడిపి సీనియర్ నాయకులు వెంపడాపు సూర్య నారాయణ, చౌడవాడ ఎంపీటీసీ పసుపులేటి గోపి, రెల్లివలస సర్పంచ్ ప్రతినిధి ఇజ్జిరోతు ఈశ్వరరావు, చౌడవాడ ఎక్స్ సర్పంచ్ పసుపులేటి శ్రీనివాసరావు అగ్ర హారం ఎక్స్ సర్పంచ్ పిల్లా లక్ష్మినారాయణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గజపతినగరం: గజపతి నగరం నియోజకవర్గ కేంద్రంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ కేఏ నాయుడు ఆధ్వర్యం లో శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. చంద్రబాబు పర్యటనను అడ్డుకున్నందున నిరసనగా గజపతి నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనం తరం డాక్టర్ కే ఏ నాయుడు విలేకరులతో మాట్లాడుతూ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మీనా యుడు టిడిపి నాయకులు గోవిందరావు లంక బంగారు నాయుడు కన్నంనాయుడు మజ్జి గోవింద రామకృష్ణ వైకుంఠ మైథిలి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

కోటిపాం పంచాయతీలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కొమరాడ : మహాశివరాత్రి సందర్భంగా కోటిపాం పంచాయతీలో గుంప గ్రామంలో కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన ఈ సందర్భంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సందర్శించారు శిబిరంలో ఏర్పాటు చేసిన మందులు, వైద్య తనిఖీలు సంబంధించిన పరికరాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంప సోమేశ్వరరావు ఆలయానికి వచ్చిన భక్తులకు ఆరోగ్యం పరంగా ఏ సమస్య ఉన్నా ముందస్తు జాగ్రత్తగా ఈ శిబిరం ఏర్పాటు చేశారని చాలా మంది ఈ శిబిరాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. ముఖ్యంగా బి పి , షుగరు , ఆయాసం మొదలగు వారికి ఆరోగ్య తనిఖీలు నిర్వహించారని , అవసరమైన మందులు వైద్య సిబ్బంది అందజేశారని ఆయన తెలిపారు. ఆరోగ్య పరంగా కొంతమంది అడిగిన సందేహాలకు డాక్టర్. జగన్మోహనరావు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోటిపాం సర్పంచ్ సుంకరి. సుగుణ వెంకటరమణ ఆలయ ఈ ఒ ప్రసాద్ , పి హెచ్ ఎన్ విజయ కుమారి , వైద్య సిబ్బంది , దుర్గా ప్రసాద్ , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి పర్వదినాన్ని పుస్కరించుకుని శివాలయాలలో ప్రత్యేక పూజలు

పరమశివుడ్ని దర్శించుకున్న డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డా. భావన దంపతులు

విశాలాంధ్ర -విజయనగరంటౌన్: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పట్టణంలో పువ్వులవీధిలో గల బాల గణపతి శివాలయం, బుచ్చన్న కోనేరులో ఉమామహేశ్వర ఆలయం వద్ద అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. అవనాపు విక్రమ్ దంపతులు. శివరాత్రి సందర్భంగా ఆయా ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ దేవ దేవుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరుతూ, ప్రజ లందరికీ మహాశివరాత్రి శుభకాంక్షలు తెలియజేశారు. బుచ్చన్న కోనేరు ఉమమహేశ్వర ఆలయ కమిటీ వారు ఆలయ పునర్నిర్మాణానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించి వచ్చే శివరాత్రి నాటికి నూతన ఆలయం ప్రారంభం కావాలని ఆకాంక్షించారు. డాక్టర్ అవనాపు భావన మాట్లాడుతూ ప్రజల్లో భక్తిభావాలు పెంపొందించడానికి, మన సంస్కృతి సాంప్ర దాయాలలో భాగమైన మహాశివరాత్రి వంటి పర్వ దినాలు తోడ్పడతాయన్నారు. సమాజంలో నేటి పరిస్థితుల్లో, ప్రజల్లో భక్తి భావాలు పెంపొందడం ఎంతైనా హర్షణీయమని అన్నారు. మహాశివరాత్రి వేడుకలు అంతా సంతోషంగా జరుపుకొని, ఆ మహాశివుని ఆశీస్సులు పొంది సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

దేవునిగుంప సోమేశ్వరుడుని దర్శించుకున్న ఆర్డీఓ డిఎస్పీలు

విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యం జిల్లాలో కొమరాడ మండలం కోటిపాం పంచాయతీ దేవుని గుంపలో నాగావళి, జంఝావతి నదుల మధ్యలో బలరాముడు ప్రతిష్టించిన ఆలయాల్లో శ్రీసోమేశ్వరస్వామి ఆలయం ఒకటని చరిత్ర చెబుతుంది. శనివారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పార్వతీపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత,పార్వతీపురం డిఎస్పీ ఏ.సుభాష్ లు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఆర్డీఓ హేమలత దర్శన నిమిత్తం వస్తున్నట్లు ముందస్తు సమాచారం ఇచ్చినప్పటికీ దేవాదాయశాఖ వారు కనీస ప్రోటోకాల్ పాటించ లేదని రెవెన్యూ సిబ్బంది వాపోయారు. ఆమెకు సంబందించి కొంతమంది కుటుంబ సభ్యులను అనుమతించక పోవడంతో బయటనుండి మొక్కులు తీర్చుకున్నారని తెలిసింది. ఇదిలాఉండగా దేవునిగుంప విచ్చేసిన డి.ఎస్పీ సుభాష్ ఏర్పాట్లుగూర్చి ఆరాతీసి రెండురోజులపాటు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.ఇక్కడ శనివారం శివరాత్రి పండుగ,రాత్రి జాగరణకార్యక్రమం చేయడంతోపాటు ఆదివారం పెద్దఎత్తున యాత్ర జరగడం గుంప ప్రత్యేకతని చెప్పవచ్చును శనివారం శివరాత్రి కంటే ఆదివారం యాత్రకు వివిధ ప్రాంతాల నుండే కాకుండా ఒడిస్సా నుండి భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారు.శనివారం భక్తులకు రెండు చోట్ల అన్న సంతర్పణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇదిలా ఉండగా మరో వైపు పార్వతీపురం మండలంలోని అడ్డాపుశీల గ్రామంలో కూడా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇక్కడకు కూడా పెద్దఎత్తున భక్తులు తరలవచ్చారు. ఈ రెండు ఆలయాలల్లో శివరాత్రి, కార్తీకమాసంలో భక్తులు ఎక్కువగా వచ్చి శివుణ్ణి దర్శించుకుంటే సర్వపాపాలు పోతాయన్నది ఈప్రాంత ప్రజల, భక్తుల ప్రగాఢ విశ్వాసమని పలువురు తెలిపారు.

వైభవంగా శివరాత్రి మహోత్సవ కార్యక్రమాలు

విశాలాంధ్ర-సీతంపేట: మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శివరాత్రి మహోత్సవ కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివయ్యకు కల్యాణ వేడుకలు వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం శివాలయంలో శివరాత్రి మహోత్సవం సందర్భంగా శివలింగానికి బియ్యంతో శివ లింగోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వేద పండితుడు కిరణ్ కుమార్, కేశవ శర్మ తెలిపారు, ఆలయ కమిటీ సభ్యులు కె. కాంతారావు, బి జనార్ధన, డి కృష్ణారావు, ఇంటి జగన్నాథం, రాములు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై వత్తిడి తగదు : యూటిఎఫ్

విశాలాంధ్ర-బెలగాం: ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు భోదన చేయాల్సిన ఉపాధ్యాయులపై వత్తిడి తేవడం తగదని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు విమర్శించారు. పార్వతీపురం యుటిఎఫ్ జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశాన్ని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తోట రమేష్ అధ్యక్షతన ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో 9వేలకు పైగా సింగిల్ టీచర్స్ స్కూల్స్ ఉన్నాయని, వారందరిచేత పదుల సంఖ్యలో యాప్ ల పేరుతో బోధనేతర కార్యక్రమాలు చేయిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులు బోధన చేయాల్సి వస్తోందని తెలిపారు. పని సర్దుబాటు పేరుతో రకరకాల ఉత్తర్వులు ఇవ్వడం వలన ఉపాద్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని విమర్శించారు. ఇప్పటికే వున్న యాప్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తుంటే, రద్దు చేయకపోగా అదనంగా బైజూస్ పేరుతో ఏరోజుకారోజు టాబ్‌ల సమాచారం అప్లోడ్ తో అదనంగా ఉపాధ్యాయులపై భారం మోపడం ఎలా విద్యార్థులకు నాణ్యమైన విద్య వస్తుందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. బైజూస్ టాబ్ ల వినియోగంపై ఒక స్పష్టమైన విధానం ప్రకటించాలని, బైజూస్ లో ఉన్న కంటెంట్, టెస్టుబుక్ కంటెంట్ మధ్య ఉన్న తేడావల్ల విద్యార్థులు తీవ్ర గందరగోళంకి గురువు తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బైజూస్ వలన అదనపు విద్యాప్రమాణాలు ఏమి ఒనగూడటం లేదని, అమాటకొస్తే బైజూస్ వారు ఇంతవరకు బోధనలో లేరని, అలాంటి బైజూస్ కి బోధనకి అవకాశం ఇవ్వడం విద్యార్థులకు నష్టమని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్ మాట్లాడుతూ 19న పార్వతీపురంలో యుటిఎఫ్ పార్వతీపురం జిల్లా నూతన కౌన్సిల్, ఉపాధ్యాయులపై దాడి, ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు అనే అంశాలపై విద్యా సదస్సు లైన్స్ కళ్యాణ మండపంలో జరుగుతుందని ఈ సదస్సుకు ఎమ్మెల్సీ షేక్ సాబ్జి ముఖ్యవక్తగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు బి. విజయకుమార్, వి. జ్యోతి, కోశాధికారి మురళి, కార్యదర్శులు పైడిరాజు, కుర్మారావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు: జిల్లా ఎస్పీ విద్యాసాగర్

విశాలాంధ్ర-పార్వతీపురం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఉండే ప్రముఖ శివాలయాల్లో పటిష్టభద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. 400 మంది పోలీస్ సిబ్బందితో జిల్లావ్యాప్తంగా ఉండే ఐదు ప్రముఖ శివాలయాల యందు గట్టిభద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ఊరేగింపు సమయంలో మాడవీధులలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసామన్నారు. శివరాత్రి సందర్భంగా బాల్య వివాహాలు ఎక్కువగా జరిగేఅవకాశం ఉన్నందున చోట మహిళా పోలీసు సిబ్బంది, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చుట్టుప్రక్కలలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా బాల్యవివాహాలు గురించి అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తూ బాల్యవివాహాలు జరగకుండా తగు చర్యలు తీసుకున్నామన్నారు.

భక్తులతో రద్దీగా మారిన ఆలయాలు

జామి: మహాశివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు అన్నీ భక్తులతో రద్దీగా మారాయి. మండల కేంద్రమైన జామిలోని పురాతన శివాలయంలోనూ, ఆలయ ఆవరణలో ఉన్న జమ్మి వృక్షాన్ని భక్తులు విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున 3గంటల నుంచి జామిలోని శ్రీపైడితల్లెమ్మ ఆలయ ఆవరణలో ఆలయ అర్చకులు వెలివెల సాయి ఆధ్వర్యంలో శనీశ్వర పూజలు నిర్వహించారు.రామభద్రపుర అగ్రహారంలో ఉన్న శ్రీఉమారామలింగేశ్వస్వామి ఆశ్రమంలోని శివాలయంలో వేదపం డితులు సాయినాన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు మహాశివరాత్రి విశిష్టతను తెలియజేసారు.కుమరాం,విజినిగిరి, చింతాడ, జాగరం, లక్ష్మీపురం తదితర గ్రామాలలోని శివాలయాలు, ఇతర ఆలయాలలో భక్తులు పూజలు చేసారు.

శివాలయాలు వద్ద ప్రత్యేక పూజలు, అన్నదానాలు

పార్వతీపురం రూరల్ : మహాశివరాత్రి సందర్భంగా శివాలయం వద్ద ప్రత్యేక పూజలతోపాటు అన్నదానాలను శనివారం ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా మండలం,పెదబొండపల్లి గ్రామం నందు వెలసియున్న శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నందు మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల భక్తులు కు మరియు గ్రామ ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం సుమారుగా 3000 మందికి జరిగింది. స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన భక్తులంతా ధన్యజీవులు.

శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

వేపాడ:మండలంలోని శివాలయాలు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం శివనామ స్మరణతో మార్మోగాయి. ఏకువజామున ఆలయాలకు భక్తులు చేరుకోవడంతో శివాలయాలు కిటకిటలాడాయి. మండలంలోని గుడివాడ, ఆకుల సీతంపేట, కరకవలస, చామలాపల్లి, గ్రామాల నడుమ ఏకశిలపై వెలసిన బ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయం వల్లంపూడి,బొద్దాం,సోంపురం, బానాది,పాటూరు,నల్లబెల్లి గ్రామాల్లోగల శివాలయాలకు భక్తుల అధిక సంఖ్యలో చేరుకొని అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడంతో పాటు శివనామస్మరణ చేపట్టి తరించారు.అలాగే వేపాడ, వల్లంపూడి జంట గ్రామాలలో మహాశివరాత్రిని పురస్కరించుకొని భారీ స్థాయిలో అన్న సంతర్పణలకు వేలాది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరించారు. అలాగే రాత్రికి జాగారాలు చేసేందుకు అన్ని సిద్ధం చేసుకున్నారు. ఇదిలా ఉండగా ఉంటే కొండగుళ్లు బ్రహ్మ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ పూజారి లట్టాల శంకర్ శర్మ సారధ్యంలో శనివారం రాత్రి 12 గంటల తర్వాత లింగోద్భావకాల మందు పరమశివునికి పాలభిషేకాలు, రుద్రాభిషేకం తదితర అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తులతో పోటెత్తిన సన్యాసేశ్వరస్వామి, పుణ్యగిరి ఆలయాలు

- విస్తృత ఏర్పాట్లతో తప్పిన తోపులాటలు
- ధర్మవరం, పుణ్యగిరిలో నాలుగు వైద్య శిబిరాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పుణ్యగిరి కొండపై గల శ్రీ ఉమాకోటిలింగేశ్వర స్వామి, ధర్మవరంలోని సన్యా సేశ్వరస్వామి ఆలయాలు శనివారం తెల్లవారుజాము నుండి భక్తులు ప్రత్యేక దర్శనాలు చేసుకునేందుకు పోటెత్తారు. మహాశివరాత్రి రోజున శివ దర్శనం చేసుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని భక్తులకు ప్రగాఢ విశ్వాసం. విజయనగరం, విశాఖ, శ్రీకాకుళం, తూర్పు గోదా వరి జిల్లాలతో పాటు ఒరిస్సా రాష్ట్రం నుండి కూడా ఈసారి ఎన్నడూ లేనివిధంగా శివరాత్రి జాతర రోజునే ధర్మవరంలోని సన్యాసేశ్వరస్వామి దర్శనానికి భక్తులు తరలివచ్చారని అంచనా. కాగా పుణ్యగిరి, సన్యాసేశ్వరస్వామి ఆలయాల వద్ద ఈఓలు నాగేంద్ర, బి.శ్రీనివాస్ భక్తుల రెద్దీకి తగ్గట్టుగా క్యూలైన్లు ఏర్పాటు చేయటంతో తోపులాటలు తప్పాయి. ఇక మహాశివరాత్రి ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ జాంలు తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. అలాగే పుణ్యగిరి కొండపైన, దిగువున, సన్యాసేశ్వరస్వామి ఆలయం వద్ద కొట్టాం పీహెచ్సీ వైద్య సిబ్బంది నాలుగు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన భక్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సన్యాసేశ్వరస్వామి ఆలయం వద్ద వైద్య శిబిరాన్ని సీహెచ్ఓ తారకరావు పర్యవేక్షించారు. మొదటి రోజు దేవాదాయ, పంచాయతీ, పోలీసు, వైద్యారోగ్య, రెవెన్యూ, అగ్నిమాపక శాఖల అధికారులు చేసిన ఏర్పాట్లు సత్ఫాలితాలనిచ్చాయి. తహశీల్దార్ డి.శ్రీని వాసరావు, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వైవీ రమణి, సీఐ సింహాద్రినాయుడు, ఎస్.ఐలు జె. తారకేశ్వరరావు, జి.లోవరాజు పుణ్యగిరి కొండపై ఉమాకోటిలింగేశ్వర స్వామి, ధర్మవరంలోని సన్యాసేశ్వరస్వామి ఆలయాలకు తిరుగుతూ ఏర్పాట్లను సమీక్షించారు.

పారమ్మా కొండ జాతరకు పోటెత్తిన భక్తజనం

శివపార్వతిలకు ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం రాజన్నదొర

విశాలాంధ్ర-పాచిపెంట: ఆంధ్ర ఒరిస్సా భక్తుల ఇలవేల్పు అయిన శివ పార్వతుల వెలిసిన పారామ్మకొండ జాతరకు ఏడాది భక్తులు పోటెత్తారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుండే కాక పొరుగు రాష్ట్రాలైన ఒడిశా చత్తీస్‌ఘడ్, మధ్య ప్రదేశ్ అంటే రాష్ట్రాల నుండి విశేషంగా భక్తులు పోటెత్తారు. శివరాత్రిని పురస్కరించుకొని శివుని నామస్మరణం చేసుకుంటూ భక్తులు రోడ్డు మార్గం ద్వారా మెట్లు మార్గం ద్వారా నడుచుకుంటూ వెళ్లి శివ పార్వతి దేవులను దర్శించుకున్నారు. శనివారం ఉదయం నుండి భక్తులు బారులు తీరారు. అలాగే ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు పీడిక రాజన్న దొర ముందుగా పార్వతిదేవి పాదాలను దర్శించుకుని అనంతరం శివపార్వతులను దర్శించుకున్నారు.అలాగే టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివపార్వతులను దర్శించుకున్నారు. పారమ్మకొండ జాతర వద్ద దేవదాయ శాఖ కార్య నిర్వహకులు ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బంది కలగ నీయకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఏర్పాట్లుచేశారు. అలాగే పారమ్మ కొండపైకి నడుచుకుంటూ వెళ్లిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ నీయకుండా మంచినీరు, అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు. ఈ పారమ్మ కొండ జాతరకు సాలూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. అలాగే సాలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ ధనంజయరావ్ నేత్రత్వంలో పోలీసు సిబ్బంది తో గట్టి బందోబస్తునే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు ఇబ్బందులు పడకుండా అవాంఛనీయ సంఘటన జరగనీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు మార్గమధ్యంలో సాలూరు నుండి పారమ్మ కొండవరకు, అలాగే పికోన వలసి నుండి ప్రారంభ కొండవరకు పోలీస్ సిబ్బందినీ ఏర్పాటు చేశారు. పాచిపెంట మండలంలో పాచిపెంట గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి వారిని భక్తులు ప్రత్యేక పూజలు చేస్తూ వారిని దర్శించుకున్నారు. అలాగే మంచాడ వలస గ్రామం వద్ద వెలిసిన శివలింగాన్ని శనివారం ఉదయం నుండి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పంచాధి,తాడూరు గ్రామాలలో కూడా శివుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజాసేవ చేయడం హర్షించదగ్గ విషయం

100 మంది గిరిజనులకు చీరల పంపిణీ -మాజీ ఎమ్మెల్యే కోళ్ళ

విశాలాంధ్ర-వేపాడ: మానవుడు సత్ప్రవర్తనాలతో మెలిగి తనకు ఉన్న లేకున్నా ఆలోచన మంచిదైతే ఆశయం గొప్పదవుతుందని నిరూపించి ప్రజాసేవ మార్గంగా ఎంచుకున్న అజయ్‌కుమార్ పాస్టర్ సేవలు హర్షించ దగ్గవని శృంగవరపుకోట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండగంగుపూడి పంచాయితీ, శివారు గ్రామాలైన బంగారయ్యపేట, చిట్టివానిపాలెం గ్రామంలలో స్థిరపడిన చిట్టిమాల అజయ్ కుమార్ పాస్టర్ విదేశీయుల విరాళాలతో సమకూర్చిన చీరలను 100 మంది నిరుపేద గిరిజన కుటుంబాలకు ఆమె చే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ దేశాల నుండి ఇచ్చిన విదేశీవాసులు విరాళాలు సేకరణ ద్వారా ఇప్పటికే ఈ గ్రామాలలో శుద్ధ జల ప్లాంట్ ఏర్పాటు చేసి సుమారు 200 ఇళ్లకు అజయ్ కుమార్ పాస్టరు తన స్వంత ఆటో ద్వారా పంపిణి చేయడం చెప్పుకోదగ్గ విషయం అన్నారు. ఇలాంటి సామాజిక దృక్పథం ద్వారా నిరుపేద గిరిజన ప్రజలకు తనవంతుగా ప్రజాసేవ చేయడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. చిట్టిమాల అజయ్ కుమార్ పాస్టర్కి నవీన్ వారి సేవా బృందమునకు కృతజ్ఞతా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి కోళ్ళ అప్పల రాంప్రసాద్, వివిధ దేశాల నుండి వచ్చిన విదేశీవాసులు, వేపాడ టీడీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, నిరుద్యోగి అమ్మతల్లి నాయుడు, గ్రామ మాజీ సర్పంచ్ చల్లా వెంకట రావు, మాజీ ఎంపీటీసీ గనివాడ వెంకటరావు, మాజీ ఏఎంసి డైరెక్టర్ గూనపాటి కన్నాజీ రావు, శొంఠివాని వెంకటరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు బురుగబోయిన సింహాద్రిఅప్పడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తూర్పాటి రామారావు, నిరుజోగి అమ్మతల్లి నాయుడు, అక్కిరెడ్డి వెంకటరమణ, గిరిజన టీడీపీ నాయకులు చేపల బైరాగి, సారా దేముడు, పాతుబోయిన చిన్నయ్య, కేదాటి రాము, చిట్టి అప్పలకొండ, టీస్సవ్ సభ్యులు కడబంటి సంతోష్, సూర్య, మణిబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైవీరావు అకాల మరణం ఏపీఎస్ ఆర్టీసీ కార్మికులకు తీరనిలోటు

విశాలాంధ్ర- పాలకొండ: ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్(ఈయూ) రాష్ట్ర అధ్యక్షులు వైవీరావు అకాలమరణం ఏపీఎస్ఆర్టీసీ కార్మికులకు తీరనిలోటని పార్వతీపురం మన్యం జిల్లా ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి బాసూరు కృష్ణమూర్తి అన్నారు. శనివారం స్థానిక ఆర్టీసీ డిపో కార్యాలయ ఆవరణంలో వైవీరావు చిత్రపటానికి ఆర్టీసీ కార్మికులతో కలిసి ఘన నివాళులు అర్పించి నల్లబ్యాడ్జీలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వైవీరావు కార్మికులకు చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. యూనియన్‌లకు అతీతంగా కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేసి కార్మికుల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్నారని, నిజాయతీపరుడుగా మంచిపేరు సంపాదించుకున్నారని, ఎంప్లాయిస్ యూనియన్‌ను అగ్ర భాగంలో నిలిపేందుకు ఎనలేని కృషి చేశారని తెలిపారు. ప్రధానంగా వైవీరావు కార్మికుల వేతన సవరణంలో ఎనిలేని కృషి చేశారని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దుమ్మెద దుర్గారావు, గార విజయ్‌బాబు, శరత్ కుమార్, బాలకృష్ణ, ఐ. రమణ, మజ్జి సూర్యనారాయణ, సుందరరావు, శరత్ కుమార్, పెద్దఎత్తున ఆర్టీసీ కార్మికులు, గ్యారేజీ డిపో కార్మికులు పాల్గొన్నారు.